కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 12 నవంబర్ 2025

## అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి కొనసాగుతుంది

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, నవంబర్ 11 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటినే కొనసాగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రం మార్పు అంటూ సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని కోరారు. రాయచోటి ఎమ్మెల్యేగా చెబుతున్నానని, నూటికి నూరు శాతం అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి కొనసాగుతుందని పునరుద్ఘాటించారు. జిల్లా కేంద్రం తరలిపోతే వైసిపి వారికి ఏం లాభమో ఏమో తెలియడం లేదనీ వ్యాఖ్యానించారు. రాబోయే మూడున్నర ఏళ్లల్లో రాయచోటిని మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి చెప్పారు. ఉపాధి కల్పనలో కూటమి ప్రభుత్వం రికార్డు సృష్టించడం ఖాయమన్నారు. దేశంలోనే పరిశ్రమల స్థాపనలో ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు నాయుడు కృషితో దూసుకుపోతుందన్నారు. ఇతర రాష్ట్రాలు ఈర్షపడేలా పరిశ్రమల తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

## సభా ప్రాంగణాన్ని పరిశీలించిన మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం మండలం నవంబర్ 11 ప్రబాతవార్త:

బుధవారం రోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిన్నమండెం మండలం, దేవగుడిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఇల్లులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొను, బహిరంగ సభ జరిగే ప్రదేశాన్ని అధికారులు కూటమి నాయకులతో కలిసి పరిశీలించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు నియోజకవర్గ టిడిపి నాయకులు లక్ష్మీప్రసాద్ రెడ్డి ,సి యం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ పరిశీలించారు .సభకు వచ్చే ప్రజలకు భోజన సదుపాయం మరియు పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి, హెలి ప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. కావున ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిం దిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రి పర్యటనకు తరలి రండి

**సంబేపల్లి నవంబర్ 11 ప్రభాత వార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు అన్నమయ్య జిల్లా చిన్నమండ మండలం దేవగుడిపల్లెలో ప్రభుత్వ పక్కా గృహాలలో గృహప్రవేశాల కార్యక్రమానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనకు మండల వ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర పాల ఎకిరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## భేటీ బాచావో భేటీ పాడావో

**సిద్ధవటం నవంబర్ 11 ప్రభాతవార్త**



మండలంలోని లింగం పల్లి లోని ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ స్కూల్ యందు మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఐ సి డి ఎస్ ప్రాజెక్టు అధికారిణి వాణి బాలికను రక్షించు బాలికను చదివించు అనే నినాదాన్ని అందరు తప్పని సరిగా పాటించాలి అని సూచించారు మరియు ఐసిడిఎస్ పథకం నుండి ప్రజలకు వచ్చే టేక్ హోమ్ రేషన్ గురించి కూడా అందరిని అడిగి తెలుసుకున్నారు. బాలల పరిరక్షణ అధికారి సుభాష్ యాదవ్ మాట్లాడుతూ, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, చైల్డ్ మ్యారేజస్ వాళ్ల జరిగే అనార్తలు తోపాటు పిల్లలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు ,వాటి బారిన పడకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూటించి తెలిపారు.లీగల్ ఆఫీసర్ సునీతరాజు పిల్లల ఉన్నటువంటి చట్టాల గురించి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ వార్డ్ మెంబెర్ వెంకటేశ్వర్లు, మెడికల్ ఆఫీసర్ రంగలక్ష్మి కమ్యూనిటీ హెల్త్ఆఫీసర్ ప్రవల్లిక స్కూల్ హెడ్మాస్టర్ పెద్దిరెడ్డి అంగన్వాడీ సూపర్వైజర్ వరలక్ష్మి, శ్రీవిద్య, దీప అంగన్వాడీ వర్కర్స్ మరియు ఏఎన్ఎమ్స్, ఎమ్మెస్కే పూర్ణిమ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి సత్య కుమార్‌ను కలిసిన చైర్మన్ శివరాం

**మదనపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త**



మదనపల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఈనెల 13న నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ ను చైర్మన్ జంగాల శివరాం రాయల్ ఆహ్వానించారు. మంగళవారం మంత్రి సత్య కుమార్ ను పుట్టపర్తి లో కలిసి చైర్మన్ జంగాల శివరామ్ ఆహ్వానించారు.మదనపల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఈనెల 13న నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జాయింట్ సెక్రెటరీ గజ్జల రెడ్డప్ప, జనసేన పార్టీ మదనపల్లి రూరల్ అధ్యక్షులు రోనూరు బాబు మదనపల్లె పట్టణ అధ్యక్షులు జగదీష్ బాబు నాయని, మదనపల్లి రూరల్ అధ్యక్షులు రోనూరు బాబు పాల్గొన్నారు.

## మహమ్మద్ ఖాన్ విద్యా సేవలు ప్రశంసనీయం

**మదనపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త**

మహమ్మద్ ఖాన్ విద్యా సేవలు ప్రశంసనీయమని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు అన్నారు. స్వాతంత్ర్య సమర యోధులు,మన దేశ తొలి విద్యా శాఖా మంత్రి, మైనార్టీ సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రం రాయచోటి లో జరిగిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీలలో విద్యా వికాసానికి, ఉర్దూ విద్య బలోపేతానికి మహమ్మద్ ఖాన్ అనేక సేవలను అందించారని కొనియాడారు. హజ్ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మస్తాన్ బి లు మాట్లాడుతూ. మహమ్మద్ ఖాన్ అటు విద్యా రంగానికి ఇటు సాహితీ ప్రపంచానికి చేస్తున్న కృషి ని ప్రశంసించారు. అనంతరం ఆయన కు దుశ్శాలువ, జ్ఞాపిక తో పాటు ఉర్దూ సేవా పురస్కారం తో సత్కరించారు.

## వ్యక్తిపై కేసు నమోదు

**నిమ్మనపల్లె, నవంబర్ 11 ప్రభాతవార్త :**

రోడ్డుపై నడుచుకుంటూ వెలుతున్న మహిళపై ఓ ఆకతాయి ద్విచక్రవాహనం లో వచ్చి వేధింపులకు గురికావడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఓ వివాహిత తన పొలం వద్దకు నడిచివెలుతుండగా అటుగా ద్విచక్రవాహనంపై వస్తున్న షేక్ ఇమ్రాన్ మహిళను చూసి అసభ్యకరంగా సైగలు చేస్తూ వేధింపులకు గురిచేశాడు. దీంతో ఆమె 112కు ఫిర్యాదు చేయగా ఇమ్రాన్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## విజయవాడ భవానిపురం పోలీస్‌ల కస్టడీకి..

**మదనపల్లె క్రైమ్ నవంబర్ 11 ప్రభాతవార్త.**

రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన ములకలచెరువు కల్తీ మద్యం కేసులో నలుగురి నిందితులను మంగళవారం ఉదయం విజయవాడ భవానీపురం పోలీసులు పిటి వారెంట్ పై మదనపల్లె సబ్ జైలు నుండి కస్టడీకి తీసుకొన్నారు. మొలకలచెరువు కల్తీ మద్యం కేసులో రిమాండ్ లో ఉన్న నిందితులు అంతా దాస్, మిథున్ దాస్, కట్టా రాజు, షేక్ హాజీ లు భవానిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా నకిలీ మద్యం కేసులో నిందితులుగా ఉన్నారు. దీంతో భవానిపురం పోలీసులు విజయవాడ కోర్టులో పిటి వారెంట్ పిటిషన్ వేసి, న్యాయమూర్తి ఆదేశాల మేరకు వారిని కస్టడీ తీసుకున్నారు. మదనపల్లి సబ్ జైలు నుంచి జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చి మెడికల్ ఫిట్నెస్ పరీక్షలు చేయించారు. అనంతరం ఎస్కార్ట్ సిబ్బందితో విజయవాడకు తరలించారు.

## కారు ఢీకొని కార్పెంటర్ పరిస్థితి విషమం

**మదనపల్లి క్రైమ్, నవంబర్ 11 ప్రభాతవార్త.**

ద్విచక్ర వాహనాన్ని, కారు ఢీ కొన్న ప్రమాదంలో కార్పెంటర్ కు గాయాలయ్యాయి. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు తిరుపతికి రిఫర్ చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సైదాపేటలో నివాసమున్న కార్పెంటర్ జాఫర్ హుస్సేన్(37), వైయస్సార్ కాలనీలో కార్పెంటర్ వర్క్ చేయడానికి ఉదయం బైక్ లో వెళ్ళాడు. అక్కడ పని ముగించుకుని తిరిగి సైదాపేటకు వస్తుండగా మార్గమధ్యంలోని బైపాస్ రోడ్డులో ఉన్న రాయల్ ఉడ్ వద్ద కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జాఫర్ హుస్సేన్ కోమాలోకి వెళ్ళగా మదనపల్లె ఆసుపత్రికి తరలించారు. చికిత్సలు అందించిన వైద్యం పరిస్థితి విషమంగా ఉందని తిరుపతికి రిఫర్ చేశారు. రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అబుల్ కలాం ఆజాద్ గొప్ప రాజనీతిజ్ఞుడు

**వేంపల్లి :నవంబర్ 11: (ప్రభాత వార్త )**



అబుల్ కలాం ఆజాద్ గొప్ప రాజనీ తిజ్ఞుడని జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పీఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ అన్నారు. మంగ్ల వారం అబుల్ కలాం జయంతి సందర్భంగా పట్టణంలోని ఎం పి పి ఉర్దూ పాఠశాలలో ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ మోలానా ఆజాద్ జయంతి పురస్కరించుకుని మైనారిటీ సంక్షేమ దినోత్సవంను తమ ఎన్డీయే ప్రభుత్వం ఒక పండుగ లాగా ఆయన జయంతి వేడుకలను నిర్వహించడం హర్షణీయమన్నారు. భారత రత్న మోలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప రాజనీతిజ్ఞుడు, జాతీయ వాది, దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా చేసిన ఘనత కలామ్ కు ఉందని చెప్పా అబుల్ కలాం జయంతి సందర్భంగా స్థానిక ఉర్దూ పాఠశాలలో హెచ్ ఎం ఆమ్మణ్ణి ,ఉపాధ్యాయురాళ్లు వనిపెంట షకీలా,ప్రభావతమ్మ ను శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమం లో రవికుమార్,హైదర్ అలీ,రామ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

**బద్వేలు అర్బన్, నవంబర్ 11, ప్రభాత వార్త**



ఒంగోలులో జరుగు మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు పేర్కొన్నారు. మంగళవారం బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులతో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. నాగేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల హక్కుల సాధనకై, సమస్యల పరిష్కారానికై నిరంతరం పాలక ప్రభుత్వాలపై కార్మికుల పక్షాన రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహించి సత్ఫలితాలు సాధించడంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ముందంజలో ఉందన్నారు. ఈ నెల 15 ,16 తేదీలలో ఒంగోలు నగరంలో తెలుగు మహాసభలలో పాల్గొని జయప్రయదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షుడు నాగరపు సత్యరాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి, ఉపాధ్యక్షురాలు దియ్యాల దేవమ్మ,కార్యదర్శి పులి శ్యామ్ ప్రవీణ్ కార్మికులు చిన్న రాజు బాబు తదితరులు పాల్గొన్నారు.

## డి.అగ్రహారం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

**బ్రహ్మంగారిమఠం, నవంబర్ 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని డి.అగ్రహారం 33/11 కె.వి సబ్ స్టేషన్ నందు ఆర్.డి.ఎస్.ఎస్. నూతన బ్రేకర్ ఏర్పాటు చేస్తున్న కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏడీఈ కుళాయప్ప, ఏ.ఈ. రవిశంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలిలా నాణ్యమైన విద్యుత్ సరఫరాలో భాగంగా నిత్యం గృహ లకు విద్యుత్ సరఫరా ఉండే విధంగా ఆర్ డి ఎస్ ఎస్ ఏర్పాటు చేయడంలో భాగంగా సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు నేడు బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు వ్యవసాయదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని, ప్రజలు గమనించగలరని విద్యుత్ ఏఈ పేర్కొన్నారు.

## విద్యతోనే పేదరిక నిర్మూలన

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 11, ప్రభాత వార్త**



ప్రొద్దుటూరు రోజీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్సిఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అబ్దుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యాసంస్థలు చైర్మన్ బసిరెడ్డి రాజేష్ రెడ్డి పాల్గొన్నారు . ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యలో ప్రతిభ చూపించిన విద్యార్థిని విద్యార్థులకు బసిరెడ్డి రాజేష్ రెడ్డి చేతుల మీదుగా ఆక్సిర్ఫ్ ఇంగ్లీష్ టు ఇంగ్లీష్ డిక్షనరీస్ బహుమతులు అందించారు ఈ సందర్భంగా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యతోనే పేదరిక నిర్మూలన జరుగుతుందని ఆయన కూడా 1981 బ్యాచ్ స్టూడెంట్ మరియు కాలేజీ కచెర్మన్ గా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు చింతకుంట కుతుబుద్దీన్, 33వ వార్డు కౌన్సిలర్ న్యాయవాది గాజుల శివ జ్యోతి, రోజీ వెల్ఫేర్ సొసైటీ గౌరవ అధ్యక్షులు హుస్సేన్ సాహెబ్,ఉపాధ్యక్షులు పాలగిరి బాబా, ప్రధాన కార్యదర్శి జహీరుద్దీన్,కమిటీ సభ్యులు రెహమాన్, 33వ వార్డు అధ్యక్షులు దావూద్,జమయితే ఇస్లాం హింద్ జాకీర్,కళాశాల ప్రిన్సిపాల్ ,వైస్ ప్రిన్సిపల్ , అధ్యాపకులు ,విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

## భగీదార్ కప్పు ప్రతిభకు మండలానికి మూడో స్థానం

**సుండుపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త :**

పిఎంకేఎస్వై 2.0 వాటర్ షెడ్ లో భాగంగా నిర్వహించిన జన్ భగీదార్ కప్పులో భాగంగా సెవెన్ ప్రాజెక్ట్స్ నందు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మూడో స్థానానికి సుండుపల్లి మండలకి చెందిన వాటర్ షెడ్ ను ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన ఏడు ప్రాజెక్టులకి ఒక్కొక్క ప్రాజెక్టుకి 20 లక్షలు రూపాయలు ప్రోత్సాహ బహుమతి ఇవ్వనున్నారు. అలాగే రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు సుండుపల్లి మండలానికి 20 లక్షల రూపాయలు ప్రోత్సాహ బహుమతి తెలిపారు. బహుమతిని సెంట్రల్ రూరల్ డెవలప్మెంట్ అండ్ అగ్రికల్చర్ మినిస్టర్ శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా అన్నమయ్య జిల్లా నీటి యజమాని సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ రాజంపేట ప్రాజెక్ట్ ఆఫీసర్ అశోక్ రెడ్డి లు మేమంటోని సర్టిఫికెట్ 20 లక్షల రూపాయలు చెక్కుని అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ అశోక్ రెడ్డి తెలియజేస్తూ సెంట్రల్ రూరల్ డెవలప్మెంట్ అండ్ రూరల్ వాటర్ సప్లై ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ సైన్స్ అండ్ టెక్నాలజీ చంద్రశేఖర్ కి, రాష్ట్ర డిప్యూటీ సీఎం పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కి, పంచాయతీరాజ్ శాఖ అండ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ కృష్ణ తేజ ఐపీఎస్ కి, ఉపాధి మరియు వాటి షర్ట్ డైరెక్టర్ షణ్ముఖం కి, సెంట్రల్ రూరల్ డెవలప్మెంట్ అధికారులు కి వాటర్ సెట్ ఎస్ఎల్ ఎన్ ఏ అధికారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ సెట్ ఏపీడి లక్ష్మి ్మ నరసయ్య పిఓ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 11 ప్రభాతవార్త**



పట్టణం లోని కొత్త కొట్టాల ఉర్దూ హైస్కూల్లో ఎంపీజే ఆధ్వర్యంలో మంగళవారం మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పని చేసినందుకు గుర్తింపుగా దేశవ్యాప్తంగా 2008 నుంచి నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవం జరుపుకోవాలని దేశ, ప్రజలను రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అప్పటినుండి ప్రతి సంవత్సరం నవంబర్ 11న దేశవ్యాప్తంగా విద్యా దినోత్సవం, జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది, ఈ ఆదేశానుసారం ఎంపీజే కూడా విద్యను ప్రోత్సహిస్తూ 9,10 తరగతుల పిల్లలకు మోలానా అబుల్ కలాం ఆజాద్ చరిత్ర గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష, ఉపాధ్యక్షుడు నజీర్, కార్యదర్శి రఫీ,సభ్యులు ముక్తార్ ఫరహాన్, కోశాధికారి ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## విద్యవిధాన రూపకర్త అబ్దుల్ కలాం

**సుండుపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త :**



మండలంలోని మడితాడు ఉర్దూ హైస్కూల్ నందు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినమైన నవంబరు 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని మడితాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యులు రామ్మోహన్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. ఈ ఏడాది మోలానా అబుల్ కలాం ఆజాద్ గారి 138 వ జయంతిని మనం జరుపుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తహసీన్, బావాజీ,వెంకటేశ్వర రెడ్డి, ఇన్నాముల్లా, మునవర్, ఖాదీరున్ రేష్మ, సమీవున్, తమీమ్, సి.ఆర్.పి ఖదిరూన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కలాం జీవితం స్ఫూర్తిదాయకం.

**చిట్వేలి, నవంబర్ 11,ప్రభాత వార్త:**



స్వాతంత్ర సమరయోధుడు, విద్య కోసం అనేక సంస్కరణలను చేపట్టిన మోలానా అబుల్ కలాం జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని ఉన్నత పాఠశాల హెచ్ఎం దుర్గరాజు, సీనియర్ ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని ప్రభుత్వ ఉన్నత మరియు ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మోలానా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిహెచ్ఎస్ బాధ్యుడు గాడి ఇంతియాజ్, ఉర్దూ టీచర్ శశాంక, ఉపాధ్యాయులు చలమారెడ్డి, వసంతమ్మ, భాస్కర్ రెడ్డి, రాజశేఖర్, శివ నారాయణ విజయలక్ష్మి, కళావతి, సుహాసిని, సుజాత,రమాదేవి,ఈశ్వర్ రాజు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## క్వాంటం సెక్యూర్ స్మార్ట్ గ్రిడ్లపై అవగాహన

**రాజంపేట, నవంబర్ 11 ప్రభాతవార్త**

రాజంపేట అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ, అనంతపురం సహకారంతో ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఎలక్ట్రిక్ వాహనాల కోసం క్వాంటంసురక్షిత సైబర్‌భౌతిక వ్యవస్థలతో స్మార్ట్ గ్రిడ్ల భద్రత పై పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. . ఈ పోస్టర్ను వైస్ చాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సి. యెల్లారెడ్డి, రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికర్జునరావు, ప్రిన్సిపల్ డా. ఎస్. ఎం. వి. నారాయణ, విభాగాధిపతి డా. పి. బాలచెన్నయ్య, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. ఎస్. వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ గ్రిడ్ల భద్రతలో క్వాంటం సాంకేతికత అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం అధ్యాపకుల సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంలో, నూతన పరిశోధనలకు దారితీయడంలో దోహదపడుతుందన్నారు.

## ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి

**పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త:**

భారతదేశ స్వాతంత్ర సమరయోధుడు స్వతంత్ర భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప దార్శనికుడని ఆయన జీవితం యావత్ భారత జాతికి ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి సభ్యులు అన్వర్, పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు హుస్సేన్ పీరాలు కొనియాడారు. మంగళవారం మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా పోరుమామిళ్ల పట్టణం లోని అన్వర్ ఉలుమ్ మదరసా లో నిర్వహించిన అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల్లో వారు పాల్గొని ప్రసంగించారు. భారత దేశ విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చిన గొప్ప విద్యావేత్త అన్నారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు షరీఫ్, దర్వేష్, మదారసా నిర్వాహకులు మోలానా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీలో అక్రమాలకు పాల్పడుతున్న డీలర్లు

**పులివెందుల నవంబర్ 11, ప్రభాత వార్త :**



పేద ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీ కేంద్రంలో రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడుతున్నారని 15 రోజులు రేషన్ పంపిణీ చేయాల్సి ఉండగా మూడు రోజులకే నో స్టాక్ బోర్డులు పెడుతున్నారు అని కావున డీలర్ల అక్రమాలను అరికట్టా లని వైసీపీ నాయకులు ఆర్డీవో కార్యాయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. మంగళవారం వైసీపీ మున్సి పల్ ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప ,పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి ల ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్లు వైసిపి నాయకులు స్థానిక ఆర్డిఓ కార్యాలయానికి తరలివెళ్లి ఆర్డీవో అందుబాటులో లేక పోవడంతో డీటీకి వినతిపత్రం అందించారు.

## పరిశ్రమలతో యువతకు స్వయం ఉపాధి

**పులివెందుల నవంబర్ 11 ప్రభాత వార్త :**



పరిశ్రమలతో యువతకు స్వయం ఉపాధి లభిస్తుందని పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలోని స్థానిక న్యాక్ కేంద్రం వద్ద జరిగిన పరిశ్రమల ఆధారిత ఉపాధి కల్పన కార్య క్రమంలో ముఖ్య అతిథి గా బిటెక్ రవి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లా డుతూ పులివెందుల ప్రాంత యువత పరిశ్రమల దిశగా ముందుకు సాగేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పు డూ అండగా ఉంటుందనీ పరిశ్రమల ద్వారా స్వయం ఉపాధి సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పులివెందులలో పరిశ్రమల అభివృద్ధికి అనువైన వాతావరణం ఉందనీ ప్రభుత్వం సరైన విధంగా ప్రోత్సాహకాలు అందిస్తే, ఈ ప్రాంతం పరిశ్రమల కేంద్రంగా మారగలదన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో చిన్నయ్య , సింహాద్రి పురం మాజీ జెడ్పిటిసి సభ్యుడు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దేవిరెడ్డి సంజీవ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్,రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ అభివృద్ధి డైరెక్టర్, రాష్ట్ర డైరెక్టర్ అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి , రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాష ,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్ కడప పిడి పులివెందుల డెవలప్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజ్యలక్ష్మి, అలాగే పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ దొంగతనం కేసులో ముద్దాయి అరెస్టు

**పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త:**



గతవారం సావిశెట్టిపల్లె కు చెందిన ముదుమాల సుదర్శన్ రెడ్డికి చెందిన ట్రాక్టరు, టిల్లర్ గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లారని ఫిర్యాదు మేరకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై యోగీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ట్రాక్టర్ ను దొంగిలించి తీసుకపోయినటువంటి ముద్దాయి అయినటువంటి పులి అంజన కుమార్, తండ్రి పెద్ద గంగరాజు పొట్లదుర్తి గ్రామం అన అతనిని అరెస్టు చేసి ముద్దాయి నుండి ట్రాక్టర్, టిల్లర్ ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

## కోటి సంతకాలు సేకరణ

**పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త:**

బద్వేలు నియోజకవర్గంలోని పోరుమామిళ్ల టౌన్‌లోని 4వ సచివాలయం పరిధిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మంగళవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పార్టీ మండల అధ్యక్షులు సీఎం భాష, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ చెన్ను రాజశేఖర్ మాట్లాడుతూ లు రాష్ట్ర ప్రజల ఆరోగ్య రక్షణకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని గుర్తుచేశారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు, వైద్య విద్య అందుబాటులోకి తేవడానికి రూ.8 వేల కోట్ల వ్యయంతో ప్రతి జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు స్థాపించారని తెలిపారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**కలసపాడు, నవంబర్ 11 ప్రభాతవార్త:**

కలసపాడు మండలం తెల్లపాడు పంచాయతీ లో మంగళవారం ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం డిసి గోవిందరెడ్డి ఎమ్మెల్సీ , బద్వేల్ ఎమ్మెల్యే సుధల సూచనల మేరకు మండల అధ్యక్షులు సగిలి సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు అంకన్న గురివి రెడ్డి, పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి, ఉప మండల అధ్యక్షుడు అన్నారెడ్డి విజయభాస్కర్ రెడ్డి, తెల్లపాడు గ్రామ పంచాయతీ వైసిపి నాయకులు, కార్యకర్తలు బొంత సుబ్బయ్య, బాలయ్య, కొవ్వూరు పుల్లయ్య, రఘురామిరెడ్డి, రామిరెడ్డి, రవి, మహేంద్ర,ఈశ్వర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, రమేష్ రామయ్య, నారాయణ, పి. ఓబులేసు, జయన్న, తప్పెట నాగయ్య, ఓబులేసు, రాజేంద్ర, లూర్దయ, దేవ సహాయం, శిఖామణి, బాల ఓబులేసు, కొత్త నరసింహులు కొండపేట సిద్దయ్య , తెల్లపాడు పంచాయతీ నాయకులు, మహిళలు యువకులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన భద్రతా ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా ఎస్పీ

**కడప క్రైం, నవంబరు 11, ప్రభాతవార్త:**



ఈనెల 12న రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లా చిన్నమండెం పర్యటన నేపథ్యంలో ఎయిర్‌పోర్టులో చేపట్టాల్సిన భద్రతా చర్యలపై మంగళవారం జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పోలీసు శాఖ, ఇతర శాఖల అధికారులతో ముందస్తు సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు. అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ఏఎస్పీ (ఏఆర్) బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సుధాకర్, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కమలాపురం సీఐ ఎస్. కె.రోషన్, ఆర్ఐలు శివరాముడు, సోమశేఖర్ నాయక్, ఎయిర్‌పోర్టు డైరెక్టర్ సుజిత్‌కుమార్ పొద్దార్, వైద్య, విద్యుత్తు, అగ్నిమాపక ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్య, ఏకత, దేశభక్తికి ప్రతీక శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్

**కడప క్రైం, నవంబరు 11, ప్రభాతవార్త:**



దేశ తొలి విద్యా మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు భారతరత్న శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఏఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ మాట్లాడుతూ మౌలానా ఆజాద్ జయంతిని దేశంలో జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, విద్యా రంగానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు మొహిద్దీన్ అహ్మద్, అబుల్ కలాం అనేది అతని బిరుదు. ఆజాద్ అనేది కలం పేరు. ఆయన ప్రఖ్యాత పండితుడు, కవి. మౌలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావీణ్యుడు. భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాల పాటు విద్యాశాఖామంత్రిగా పని చేశాడని వివరించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమర ఘట్టంలో ముఖ్య నాయకులలో ఒకరని, దేశ స్వాతంత్ర్యం కోసం అనేక మార్లు జైలుకు వెళ్లారని విశేష కృషి చేసిన ఆ మహనీయున్ని నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏఆర్ అదనపు ఎస్పీ సూచించారు.

# మదనపల్లెలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టు

### శస్త్ర చికిత్స విఫలమై మహిళ మృతి

**మదనపల్లెక్రైమ్, నవంబర్ 11 ప్రభాతవార్త.**



అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలో గుట్టుగా సాగుతున్న కిడ్నీ రాకెట్ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని ఓ ఆసుపత్రిలో చట్టవిరుద్ధంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేస్తుండగా, వైజాగ్‌కు చెందిన యమున (29) మృతి చెందడంతో ఈ దారుణం బయటపడింది. వైజాగ్‌కు చెందిన యమునకు మదనపల్లెలోని ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ నిర్వహించేందుకు ప్రయత్నించారు. ఈ కిడ్నీ మార్పిడి చట్టబద్ధమైన అనుమతులు లేకుండా, గుట్టుగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. శస్త్రచికిత్స విఫలమవడంతో యమున మృతి చెందగా, ఈ ఘటనపై మృతురాలి భర్త సూరిబాబుకు, ఏమో నా కిడ్నీ మార్పిడికి ప్రోత్సహించిన బ్రోకర్లు తిరుపతిలో వాగ్వాదం జరిగింది. దీంతో సూరిబాబు 112కు కాల్ చేయగా తిరుపతి ఈస్ట్ పోలీసులు విచారించారు. విచారణలో కిడ్నీ మార్పిడి మొత్తం మదనపల్లి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే ఉండటంతో మదనపల్లి పోలీస్ స్టేషన్కు పంపించారు. దీంతో కిడ్నీ రాకెట్ దందా బయటపడింది. దీంతో అప్రమత్తమైన మదనపల్లె పోలీసులు ఆస్పత్రికి వెళ్లి విచారణ చేపట్టారు. అదుపులో కిడ్నీ మార్పిడికి ప్రోత్సహించిన వైజాగ్‌కి చెందిన వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. ఈ రాకెట్‌తో సంబంధం ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రిలో అక్రమంగా ఎన్ని కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు జరిగాయి, ఈ రాకెట్ వెనుక ప్రధాన సూత్రధారులు ఎవరు, దేశవ్యాప్తంగా దీనికి ఏమైనా లింకులు ఉన్నాయా అనే కోణాల్లో పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారు. పేద ప్రజలను లక్ష్యంగా చేసుకొని వారి అవయవాలను అక్రమంగా విక్రయిస్తున్న ముఠా గుట్టు త్వరలోనే రట్టయ్యే అవకాశం ఉంది.

## రక్తదానం చేద్దాం ప్రాణదాతలవుదాం

**కలసపాడు, నవంబర్ 11 ప్రభాతవార్త:**

రక్తదానంపై ఉన్న అపోహలు విడనాడి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి కోరారు. పోరుమామిళ్లలోని ఓఎల్ఎఫ్ ఆసుపత్రి నందు మంగళవారం అత్యవసర చికిత్స నిమిత్తం ఓ మహిళకు రక్తదానం చేసిన తదనంతరం రమణారెడ్డి కలసపాడులో మాట్లాడుతూ తాను ఇప్పటికి 18 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు.సాంకేతిక పరిజ్ఞానం నూతనపుంతలు తొక్కుతున్న నేటి ఆధునిక యుగంలో కూడా రక్తానికి ప్రత్యామ్నాయం లేదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. సరసైన సమయానికి రక్తం లభించక ఎందరో ప్రాణాలు పోగొట్టుకోవడం జరుగుతుందని అటువంటి పరిస్థితుల్లో రక్తదానం ప్రాముఖ్యతను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రక్తం దానం చేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందే తప్ప,నష్టం కలుగజేయదనే విషయాన్ని ప్రముఖ వైద్యులు సైతం చెబుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా ఓఎల్ఎఫ్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది 18సార్లు రక్తదానం చేసిన రమణారెడ్డిని అభినందించారు.

# జోరందుకున్న జీవాల సంత

లక్కిరెడ్డిపల్లి, నవంబర్ 11; ప్రభాత వార్త



మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో ప్రతి మంగళవారం జీవాలు కోళ్లుతో సంత కిటకిటలాడుతోంది. ప్రతి మంగళవారం కర్ణాటక పుంగనూరు బెంగళూరు గాలివీడు మదనపల్లి ఇతర రాష్ట్రాల నుండి ఈ సంతకు జీవాలు తీసుకురావడం వ్యాపారం చేసుకోవడం లక్షల వ్యాపారం జరుగుతుంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన జీవాల వ్యాపారస్తులకు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ పశువులకు జీవాలకు ఎలాంటి గేటు వసూలు చేయకూడదని అధికారులకు ఆదేశించారు. దీంతో సంతకు వచ్చిన జీవాలు పశువుల వ్యాపారస్తులకు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం ఉచితంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయుడు, మల్లికార్జున మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సేవా దృక్పథంతో స్వచ్ఛభారత్

లక్కిరెడ్డిపల్లి, నవంబర్ 11; ప్రభాత వార్త



ఏపీ మోడల్ స్కూల్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవా దృక్పథంతో చౌటుపల్లి గ్రామాన్ని స్వచ్ఛ భారత్ గ్రామంగా నిర్వహిస్తామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. నేషనల్ సర్వీస్ స్కీమ్‌లో భాగంగా మంగళవారం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు చౌటుపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పరిసరాల పరిశుభ్రత గ్రామాన్ని స్వచ్ఛగ్రామంగా పెట్టుకోవాలని సూచించారు. అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి విద్యార్థులు ప్రజలకు వివరించారని ఆయన తెలియజేశారు. మలేరియా సబ్బు యూనిట్ ఆఫీసర్ జయరామయ్య మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి సీజనల్ వ్యాధులు అయిన మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ బోదకాలు చికెన్ గునియా విరోచనాలు ప్రజలకు ప్రబలకుండా వాటి గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ షర్ఫుద్దీన్, శ్రీనివాసులు సిహెచ్ఓ రవీంద్ర ఆరోగ్య సిబ్బంది కమలమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

# మలేరియా లక్షణాలతో మహిళ మృతి

ముద్దనూరు,నవంబర్ 11, ప్రభాతవార్త:



మండలంలోని కోడిగాండ్లపల్లె గ్రామంలో మలేరియా లక్షణాలతో మహిళ కర్నూలు పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు గండు గంగాదేవి (38) గత 15 రోజుల నుంచి మలేరియాతో వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందిందని మృతురాలికి 11 నెలలు కలిగిన ఇద్దరు ఆడ కవలలు అనాధలుగా మిగిలారని కుటుంబ సభ్యులు బోరుణ విలపించారు. గండికోట వెనుక జలాలతోనే తమకు సమస్య ఉందని అధికారులు నాయకులను విన్నవించుకున్న ఎటువంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నియోజకవర్గ పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి ఇన్చార్జ్ భూపేష్ సుబ్బిరామిరెడ్డి గ్రామంలో పర్యటించిన సందర్భంగా, అధికారులు నాయకుల దృష్టికి తీసుకువెళ్లిన ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముంపు గ్రామంగా ప్రకటించి విష జ్వరాల బారిన పడకుండా ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

# ఎస్టియు ప్రధాన కార్యదర్శిగా రామమోహన్

మైదుకూరు, నవంబర్ 11, ప్రభాతవార్త:



కడప జిల్లా వేంపల్లి యస్.ఎన్.ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన రాష్ట్రోపాధ్యాయ సంఘం 79వ కౌన్సిల్ సమావేశంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు గోశెట్టి రామమోహన్, యం.పి.పి.ఎస్ అన్నలూరు పాఠశాల ఉపాధ్యాయులు సంజీవి గారి. రమణయ్య రీజియన్ కన్వీనర్గాఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎస్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కూశెట్టి పాలకొండయ్య తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా,ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికి ఎస్.టి.యు ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాకు ఎన్నికైన వారిని ఎస్.టి.యు మండల శాఖ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి ఈనెపాటి ఈశ్వరయ్య ,ఆర్థిక కార్యదర్శి విజయనరసింహ రాజు,ఎస్.టి.యు నాయకులు మరియు ఉపాధ్యాయులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# సీజనల్ వ్యాధులపై సిబ్బందితో సమావేశం

ముద్దనూరు, నవంబర్ 11, ప్రభాతవార్త:



పశువులలో వచ్చు సీజనల్ వ్యాధులపై సిబ్బంది అప్రమత్తంగా మెలగాలని మంగళవారం డాక్టర్ వాసా శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం, శీతాకాలంలో పశువులలో వచ్చు వ్యాధులపై సిబ్బంది అప్రమత్తంగా ఉండి పాడి రైతులకు తగిన సూచనలు సలహాలు చేస్తూ నివారణ చేయు విధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం పశు వైద్య సిబ్బంది పాడి రైతుల ఇంటి వద్దకే వెళ్లి టీకాలు వేయడానికి వ్యాక్సిన్ క్యారియర్ బాక్స్‌లను సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పశు వైద్యాధికారిని భారతి, పశు వైద్య సిబ్బంది గోపాల మిత్రులు పాల్గొన్నారు.

# బీఈడీ కళాశాలలపై విచారణ చేయాలి

కడప కార్పొరేషన్ నవంబర్ 11 ప్రభాతవార్త:



దేశభక్తి యువతను తయారు చేసే విద్యాలయాలు అవినీతిలో కూరుకుపోయాయనీ, మౌలిక వసతులు లేవని, అస్తవ్యస్తంగా తయారయ్యాయని కడప జిల్లా బిజెపి అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం కడప బిజెపి కార్యాలయంలో విలేకరులతో సుబ్బారెడ్డి మాట్లాడుతూ బీఈడీ కళాశాలలో చదివే విద్యార్థుల జాబితా ఆర్టిఐ ద్వారా కోరినా వైవియూ అధికారులు, బీఈడీ కళాశాల యజమాన్యం ఇవ్వడంలేదని విమర్శించారు. బిఈడి కళాశాలలో మౌలిక వసతులు లేవని మండిపడ్డారు. ఉపాధ్యాయ విద్యార్థులకు విద్యను బోధించడం లేదని ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడ అడ్మిషన్ తీసుకుని కేవలం పరీక్షలకు మాత్రమే హాజరు అవుతున్నారన్నారు. ఉపాధ్యాయులను తయారు చేసే బీఈడీ కళాశాలలో అవినీతిలో కూరుకుపోతే ఇక్కడ పరీక్షలు రాసిన ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే యువకులకు ఎలా పాఠాలు బోధిస్తారని ప్రశ్నించారు. వీటి పైన సమగ్రమైన ఎంక్వయిరీ వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అమర్నాథ్ రెడ్డి, నాగిరెడ్డి, పవన్ కుమార్ ప్రవీణ్ కుమార్, చాగలమర్రి ఓబులేసు పాల్గొన్నారు.

# 16న కార్తీక మాస వనభోజనం

కడప కార్పొరేషన్ నవంబర్ 11 ప్రభాతవార్త:



ఈనెల 16 తేదీన ఉ. 10 గం.లకు కడప కనుమలోపల్లి శనీశ్వరాలయం పక్కన ఉన్న 108 శివలింగాల మహాలింగేశ్వర స్వామి సన్నిధిలో కడప నగర తొగటవీరక్షత్రియుల కార్తీకమాస వనభోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప అధ్యక్షులు కళ్యా సుధాకర్, ప్రధాన కార్యదర్శి పల్లా నరసింహారావు తెలిపారు. మంగళవారం కడప ఎర్రముక్కపల్లి లోని సంఘం కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ మహిళలకు పిల్లలకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడిశెట్టి సుబ్రహ్మణ్యం, కోశాధికారి టేకూరి సుదర్శన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పల్లా మురళీకృష్ణయ్య, ఉపాధ్యక్షులుచౌడం సూరిబాబు, సుబ్బరాయుడు, బొలిశెట్టి వెంకటస్వామి, వెంకటరమణ, పుష్పాంగద, కాల్వ వాగేష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం



మండలాధ్యక్షులను సాల్వత సన్మానిస్తున్న దృశ్యం

పీలేరు నవంబర్ 11 ప్రభాతవార్త:

నియోజకవర్గ వ్యాప్తంగా మండల, అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, విలేజ్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం కలికిరి నగిరిపల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా అందరితో ప్రమాణస్వీకారం చేయించి ఘనంగా శాలువాలతో సత్కరించారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు వాల్మీకిపురం నుండి మల్లికార్జున్ రెడ్డి, కలికిరి నుండి నిజాముద్దీన్ మండల అధ్యక్షులుగా మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వాల్మీకి పురం నుండి దామోదర్ రెడ్డి కలికిరి నుండి షాబుద్దీన్‌ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా మండల అధ్యక్షులతో పాటు క్లస్టర్ యూనిట్ విలేజ్ బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీ అధికారంలోకి రావడానికి ఎత్తిన జెండా దించకుండా ఎనలేని కృషి చేశారని, కార్యకర్తల కష్టంతోనే ఈరోజు అధికారంలోకి రాగలిగామన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు.

# భూ కబ్జాలు అరికట్టాలని తాసిల్దార్‌కు వినతి

సిద్ధవటం నవంబర్ 11 ప్రభాతవార్త



ప్రభుత్వ, స్థలాలు, కనబడితే కబ్జా చేసేందుకు పెట్రేగిపోయి, యంత్రాలతో చదును చేసి భూకబ్జాయత్నం చేస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ మాధవిలతకు వినతిపత్రం సమర్పించారు. మండలంలోని మాధవరం 1 ఎస్‌కేఆర్ నగర్ గ్రామంలోని పెద్దపల్లి రెవెన్యూ సర్వేనెంబర్ 1069/2 నందు కొంత భాగం స్థలాన్ని జెసిబి యంత్రాలతో చదును చేసి గుర్తు తెలియని వ్యక్తులు కబ్జాయత్నం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌కు చేనేత కార్మికులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జానకి రామయ్య మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా గ్రామంలో కొలువుతీరిన శ్రీ శీతల గంగమ్మ తల్లి, శ్రీ మహాలక్ష్మి దేవి, శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి దసరా పార్వేట ఉత్సవము, తిరునాల పుట బంగారు కార్యక్రమము గ్రామ దేవతల జాతర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 30 ఏళ్లగా ఈ స్థలంలో దేవత మూర్తుల సంబంధించి కార్యక్రమాలు జరుగుతున్నాయని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు జెసిబి యంత్రాలతో చదును చేసి అధికారులు స్థలాన్ని ఇళ్ల పట్టాలకు మంజూరు చేశారంటూ భూకబ్జా యత్నం చేస్తున్నారని అధికారులు పరిశీలించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, శ్రీరామదాసు శివ కేశవులు, చేపూరి నర్సింహులు, జింకా శ్రీనివాసులు, సురేష్ బాబు, బండి ఓబులేసు, ఎస్ వెంకటేష్ మునిచింద్ర తదితరు చేనేత కార్మికుల పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

పెనగలూరు నవంబరు 11 ప్రభాతరార్త



మండలంలోని కొండూరు గ్రామపంచాయతీ పరిధిలో గల వెలగచర్ల గ్రామంలో మంగళవారం చెరువు కట్టపైన ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద శ్రీహరి నాగరాజుకు చెందిన ఎద్దు విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు ఎద్దు యజమాని అత్త యానాదమ్మ తెలిపారు. మేత కోసం ఎద్దును పగ్గం విప్పితే పొలాల గట్లపై వేసుకుంటూ చెరువు కట్ట పైనున్న ట్రాన్స్ఫార్మర్ వద్ద రుద్దుకుంటుండగా విద్యుత్ షాక్‌తో మృతిచెందినట్లు తెలిపారు. తక్కువ ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నందన ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సేద్యపు ఎద్దు మరణించడం పట్ల సేద్య పనులపైనే ఆధారపడి జీవించే నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.

# బ్యాంకులు సహకరించాలి : మేనేజర్

తంబళ్లపల్లె నవంబర్ 11 ప్రభాతవార్త ః



నియోజకవర్గ పరిధిలోని బ్యాంకులు రైతులు, మహిళా సంఘాలు, కక్షిదారులు, పారిశ్రామికవేత్తల ఆర్థిక స్వావలంబన కోసం సహకరించాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు సూచించారు. మంగళవారం ఐకెపి కార్యాలయంలో త్రైమాసిక ఆర్థిక లావాదేవీలపై బ్యాంకు అధికారులు, పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు మాసాల రైతులు, మహిళా సంఘాలు, ఇతరత్రా రుణాల పంపిణీ, రికవరీలపై ఆరా తీశారు. ప్రభుత్వపరంగా అర్హులైన వారికి రుణ పంపిణీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రమణ కుమార్, ఐకెపి ఎపిఎం గంగాధర్, నియోజకవర్గంలోని బ్యాంకు మేనేజర్లు, పశువైద్య జె.వి.ఓ కిరణ్, వ్యవసాయ శాఖ ఏఈఓ సురేష్, సి.సి.లు కత్తి నరసింహులు, రమణ, అధికారులు పాల్గొన్నారు.

# పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి కాయకల్ప అవార్డు



పీలేరు, నవంబరు 11 ప్రభాతవార్త :

ప్రభుత్వాసుపత్రి ఆవరణంలో పర్యావరణ అనుకూలమైన విధానాలు పాటించినందుకు పీలేరు ఏరియా ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వం అందజేసే ప్రతిష్టాత్మక కాయకల్ప అవార్డు లభించింది. ఆసుపత్రి లోపల, బయట పర్యావరణ హితమైన పద్ధతులు పాటించినందుకు గుర్తింపుగా పీలేరు ఆసుపత్రికి ఈ అవార్డు దక్కింది. దేశంలోని ప్రభుత్వ ఆసుపత్రుల లో పరిశుభ్రత, నాణ్యతను పెం చడానికి, రోగులకు నాణ్యమైన సేవలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం కాయకల్ప కార్యక్రమం అమలు చేస్తోంది. ఆ పథకం లక్ష్యాలను అందుకున్న సంస్థలకు కాయకల్ప పురస్కారాల పేరిట ప్రోత్సాహకాలు కూడా అందిస్తుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను పీలేరు ఆసుపత్రి ప్రథమ స్థానం సాధించినట్లు ఈ నెల 6వ తేదీన రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, ఎన్‌హెచ్ఎం రాష్ట్ర డైరెక్టర్ ప్రకటించారు. అవార్డుతోపాటు పీలేరు ఆసుపత్రికి రూ.3 లక్షల నగదు ప్రోత్సాహకం ప్రకటించారు. స్వచ్ఛ భారత్ అభియాన్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని సౌకర్యాలలో పరిశుభ్రత, పారిశుధ్యం, నాణ్యతను మెరుగ పరచడానికి కేంద్ర ప్రభుత్వం కాయకల్ప కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ప్రతిష్టాత్మకమైన కాయకల్ప అవార్డు సాధించడం పట్ల ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సమిష్టి కృషి కారణంగా అవార్డు లభించిందని, ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు.

# గుణాత్మక విద్యకు మార్గదర్శి మోలానా అబుల్ కలాం ఆజాద్ : డిఈఓ

రాయచోటి నవంబర్ 11 ప్రభాతవార్త



నిత్యజీవితంలో ఎదురయ్యే సవాళ్లను సునాయాసంగా అధిగమించేందుకు గుణాత్మక విద్య దోహదపడుతుందని, అటువంటి విద్యకు మార్గదర్శి మోలానా అబుల్ కలాం ఆజాద్ అని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మంగళవారం డైట్ కేంద్రంలో జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. మొదట మోలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి డిఈఓ అధ్యాపక బృందంతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన చదువుల ద్వారానే మానవాభివృద్ధి తద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దేశ భవిష్యత్తును రూపొందించడంలో, ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో విద్య ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. అందుకే దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ప్రభుత్వాలు చదువుకు అధిక ప్రాధాన్యం ఇచ్చి, అందరూ విద్యను అభ్యసించేలా ప్రోత్సహిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ మడితాటి నరసింహారెడ్డి, అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి పేదలకు ఓ వరం : ఎమ్మెల్యే

మదనపల్లె, నవంబర్ 11 ప్రభాతవార్త :



చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

సిఎం సహాయనిధి పేదలకు ఓ వరం లాంటిదని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం రూరల్ మండలంలోని కోటావారిపల్లె గ్రామ పంచాయితీకి చెందిన ఎ.రమ్యకు సిఎం సహాయనిధి కింద రూ.24వేలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ లేని వాటికి సిఎం సహాయనిధి కింద నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే నివాసం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

# టెక్నాలజీని సమతుల్యంగా వినియోగించుకోవాలి

మదనపల్లె, నవంబర్ 11 ప్రభాతవార్త :



పాల్గొన్న ముఖ్య అతిథి

టెక్నాలజీని పూర్తిగా నిరాకరించకుండా దాన్ని సమతుల్యంగా వినియోగించడం నేర్చుకోవాలని గుంటూరుకు చెందిన వెల్‌నెస్ ట్రైనర్ విజయలక్ష్మి విద్యార్థులకు సూచించారు. మంగళవారం పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో హ్యుమనటీస్ అండ్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు మొబైల్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం యువతలో మొబైల్ ఫోన్లపై అధికంగా ఆధారపడుతుండడం వల్ల చదువుపై, వ్యక్తిగత సంబంధాలపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. డిజిటల్ డిటాక్స్ అలవాటు చేసుకోవడం, వృత్తి అభివృద్ధి దిశగా స్మార్ట్ పద్ధతులు అవలంభించడమే భవిష్యత్తు విజయానికి కీలకమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ మొబైల్ ఫోన్ అనేది అవసరమైన సాంకేతిక పరికరం అయినప్పటికి అధికంగా ఆధారపడడం వలన మానవ సామర్థ్యాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాముడు, హెచ్ఓడి అమరనాథ్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు

మదనపల్లె, నవంబర్ 11 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మంగళవారం అమరావతిలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు కలిశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి, ప్రజాసమస్యలను ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను మంజూరు చేస్తున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమమే విధిగా పనిచేస్తోందన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఫిర్యాదు

మదనపల్లె, నవంబర్ 11 ప్రభాతవార్త :



డిఏఓకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

రూరల్ మండలంలోని కోళ్ల బైలు-2 గ్రామ పంచాయితీలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేకనే కొంతమంది వైసిపి నాయకులు గ్రామ కార్యదర్శి మంజులపై తప్పుడు ఫిర్యాదులు చేశారని టిడిపి ఇన్‌చార్జ్ రాటకొండ శ్రీనివాసులునాయుడు తెలిపారు. మంగళవారం సబ్‌కలెక్టరేట్‌లో డిఏఓ నిర్మాలాదేవికి స్థానిక గ్రామ ప్రజలతో కలసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆధ్వర్యంలో కోళ్ల బైలు-2 గ్రామంలో రూ.4.5కోట్లతో పలు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఇది చూసి ఓర్వలేకనే గ్రామ కార్యదర్శిపై అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. వైసిపి నాయకుల అవినీతి అక్రమాలకు సహకరించలేదనే కార్యదర్శిపై అభియోగాలు మోపారన్నారు. అధికారుల విచారణలో వాస్తవాలు తేలుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్, చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనాథ్, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే తనిఖీ

కలికిరి, నవంబరు 11, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయితీలో భూములకు సంబంధించి జరుగుతున్న రీ సర్వేని మంగళవారం మదనపల్లి డివిజన్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ రవిచంద్ర ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూములు సర్వే చేసేటప్పుడు అవకతవకలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. దీంతో సర్వే సిబ్బంది పనితీరుపై డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండల సర్వేయర్ రెడ్డప్ప, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణారెడ్డి, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు సిమెంటు నిర్మాణ పనులు

కలికిరి, నవంబరు 11, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఉన్న వెలుగు కార్యాలయం ముందు ఎట్టకేలకు అధికారుల చొరవతో సిమెంటు రోడ్డు పనులు చేపట్టారు. ఈ కార్యాలయం ముందు రోడ్డు గుంతలు పడి వర్షపు నీరు పాల డెయిరీ వ్యర్థ నీరు నిల్వ చేరి దుర్గంధబరితంగా ఉండేది. దీంతో మండల వెలుగు కార్యాలయానికి వచ్చే అధికారులు, సభ్యులు ఇబ్బంది పడేవారు. వెలుగు కార్యాలయం ముందు సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని వెలుగు ఏపీఎం దేవసేన మండల స్థాయి అధికారుల దృష్టికి తెచ్చారు. దీంతో ఎంపీడీవో భానుమూర్తిరావు పర్యవేక్షణలో కలికిరి మేజర్ పంచాయతీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రెడ్డివారి యోగేశ్వర్‌రెడ్డి చొరవతో పంచాయతీ ఈవో అశోక్ పర్యవేక్షణలో పంచాయతీ నిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. కార్యాలయం ముందు సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంతో సమస్య పరిష్కారం అయ్యింది. ఈ పనులు కలికిరి టమోటా మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సనావుల్లా పనులు చేపట్టి ప్రత్యేక నాణ్యతతో పూర్తి చేయించారు.

# అబుల్‌కలాం సేవలు చిరస్మరణీయం

మదనపల్లె, నవంబర్ 11 ప్రభాతవార్త :



నివాళులర్పిస్తున్న దృశ్యం

మౌళానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర హాజ్‌కమిటీ సభ్యులు పఠాన్‌ఖాదర్‌ఖాన్ తెలిపారు. మంగళవారం మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యాదినోత్సవం సందర్భంగా భారత తొలి విద్యాశాఖామంత్రి మౌళానా అబుల్‌కలాం ఆజాద్ 138వ జయంతిని ఘనంగా నిర్వహించారు. డిఆర్ఓ మధుసూదన్‌రావు అధ్యక్షతన ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పఠాన్‌ఖాదర్‌ఖాన్ మాట్లాడుతూ మౌళానా అబుల్‌కలాం సేవలు చిరస్మరణీయమైనవని భారత విద్యావ్యవస్థకు ఆయన వేసిన పునాది గొప్పదన్నారు. సమగ్ర విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ కరీముల్లా, పఠాన్‌మహమ్మద్‌ఖాన్, మహమ్మద్ అలీ, షామీర్ పాల్గొన్నారు.

# కూటమితో సీమకు ఒరిగిందేమీ లేదు

బద్వేలు, నవంబర్ 11 , ప్రభాతవార్త :



కూటమి అధికారంలోకి వచ్చిన నాటినుంచి రాయలసీమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి నిధులు మంజూరు చేయడంలో ఆచితూచి వ్యవహరిస్తోందని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటి మెంబర్ చంద్రశేఖర్ జిల్లా కమిటి సభ్యులు జకరయ్యలు పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల ముఖ్య సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు సీమ అభివృద్ధికి ప్యాకేజీ ఇస్తామని, అధికారంలోకి వచ్చాక డబుల్ ఇంజన్ సర్కార్ సీమ అభివృద్ధిపై ఏమాత్రం దృష్టిసారించకపోవడం బాధాకరమన్నారు. డిసెంబర్ 6,7 తేదీలలో కడపలో జరుగు 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ అందుకు సంబంధించి బుక్ లెట్ కాపీలను అందించారు. కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన 17 నెలలలోనే రాష్ట్ర ఖజానాను అప్పుల బజానాగా మార్చారే తప్ప సీమకు ఒరిగిందేమిలేదని ఎద్దేవా చేశారు. ఈ మహాసభలకు జాతీయ కార్యదర్శి మరియు పార్లమెంటు సభ్యులు హాజరవుతున్నారని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# గుంతలపేటలో ఉచిత వైద్య శిబిరం

రామసముద్రం నవంబర్ 11 ప్రభాతవార్త




మండలంలోని గ్రామ పంచాయతీ గుంతలపేటలో మంగళవారం ఉచిత వైద్య సేవలు డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో నసీం తాజ్ నిర్వహించడం జరిగింది. వీరు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల వైద్యంపై దృష్టిపెట్టారన్నారు. .బీపి షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరూ వేడినీళ్ల మరగ పెట్టి చల్లార్చిన తాగాలన్నారు. ఇందులో భాగంగానే గుంతలపేట గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి దీర్ఘకాలిక వ్యాధులకు మందులు ఉచితంగా పంపిణీ చేశామన్నారు. జ్వరం, దగ్గు, కీళ్ళనొప్పులు, నరాల బలహీనత, వంటి లక్షణాలు కలిగినవారికి ఉచితంగా వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్. నసీం తాజ్,ఉషారాణి సిబ్బంది పాల్గొన్నారు.

# భూ వివాదంతో గ్రామంలో ఉద్రిక్తత

రామసముద్రం, నవంబర్ 11 ప్రభాతవార్త



మండలంలోని అరికెల పంచాయతీ, చిట్టెంవారిపల్లి, కమ్మ వారి పల్లె గ్రామ పంచాయతీ ఎస్సై రమేష్ బాబు మంగళవారం రెండు గ్రామ పంచాయతీలలో పర్యటించి భూసమస్యలకు సంబందించిన ఇరువర్గాలకు అవగాహన కల్పించారు. భూమి వివాదంలో ఉద్రిక్తత చోటుచేసుకుని రెండు కుటుంబాల మధ్య కొంతకాలంగా సాగుతున్న విభేదాలు ఇటీవల తీవ్రరూపం దాల్చిన విషయం తెలిసిందే. అయితే ఈ క్రమంలో ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడికి దిగడంతో కేసు, కౌంటర్ కేసులు రామసముద్రం పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యాయి. శాంతిభద్రతలు కాపాడడంలో భాగంగా, నేడు ఇరు వర్గాల నలుగురిని రామసముద్రం మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ (ఎం.ఇం.ఎం.) ఎదుట హాజరుపరిచారు. రెండు ఘటనలకు సంబందించిన భూ సమస్యలపై ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ భవిష్యత్తులో శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడరాదని, గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొనేలా సహనం, అవగాహనతో వ్యవహరించాలని గ్రామస్తులను ఆయన హెచ్చరించారు.ఏవైనా సమస్యలు ఉంటే మాదృష్టికి, రెవిన్యూ తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ బాబు, సిబ్బంది భరత్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకలించాలి

బద్వేలు అర్బన్, నవంబర్ 11, ప్రభాతవార్త

ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకలించాలనీ ఆవాస్ నాయకులు పేర్కొన్నారు. దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడును ఆవాజ్ నాయకులు ఖండించారు. మంగళవారం స్థానిక ఆవాజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘం కమిటీ జిల్లా అధ్యక్షుడు పి,చాంద్ భాషా ,బద్వేల్ పట్టణ ఆవాజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు,ఎస్ ,అబ్దుల్ సత్తార్ .ఎస్ అన్వర్ భాష లు మాట్లాడుతూ ఢిల్లీ లో బాంబు పేలుడుకు 12 మంది చనిపోయి 24 మంది తీవ్ర గాయాలు కావడం జరిగిందనీ, ఎర్రకోట సమీపంలో ఉన్న వ్యాపార దుకాణాలన్నీ ధ్వంసం అయినవి తీవ్ర నష్టము జరిగినదని వారందరి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. మృతి చెందిన ఒక్కొక్క కుటుంబానికి రెండు కోట్ల రూపాయలు, గాయపడిన బాధితులకు కోటి రూపాయలు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఉగ్రవాదులను పట్టుకొని ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి. ఇలాంటి ఘటనలో దేశంలో ఎక్కడే గాని జరక్కుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి ఉగ్రవాదానికి అంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు రహీం,కేబి రసూల్,ఖాజా గౌస్, అల్లాబకాష్, మహమ్మద్ అలీ, అబ్దుల్లా ,తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎస్ఎం ఈ పార్క్ శంకుస్థాపన




**తంబళ్లపల్లె నవంబర్ 11 ప్రభాతవార్త ః**

దశాబ్దాలుగా పూర్తిగా వెనుకబడిన తంబళ్లపల్లె నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక వాడ ఏర్పాటు తో స్థానిక ప్రజలకు భవిష్యత్తులో ఓ వరంలా నిలుస్తుందని తహశీల్దార్ శ్రీనివాసులు ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని కుక్కరాజుపల్లి సచివాలయ ప్రాంగణంలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎంఎస్ఎం ఈ ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్చువల్గా శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఏపీఐఐసీ ఐపిఓ శంకర్ మాట్లాడుతూ పారిశ్రామిక వాడ ఏర్పాటుకు కేటాయించిన 20.981 ఎకరాల ప్రభుత్వ భూముల్లో భూమి చదును చేయడంతో పాటు రోడ్లు, కాలువలు, నిరంతర విద్యుత్తు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ నాగార్జున మాట్లాడుతూ ఈ పారిశ్రామిక వాడ ఏర్పాటుతో పూర్తిగా వెనుకబడిన తంబళ్లపల్లి నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగ అవకాశాలతో పాటు స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలతో పాటు భవిష్యత్తులో పరిశ్రమల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షుడు నరసింహులు, మదన్ మోహన్, శేఖర్ రెడ్డి, ఆదిరెడ్డి లు మాట్లాడుతూ నాటి వైకాపా ప్రభుత్వం భూములు దోచుకుని రైతులు, ప్రజలను మోసం చేస్తే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు, యువత, మహిళ, కార్మిక వర్గాల అభివృద్ధి కోసం హంద్రీనీవా జలాలు, పారిశ్రామిక వాడ తోబాటు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ఆయనకే దక్కినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఐకెపి ఎపిఎం గంగాధర్, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, వీఆర్వోలు నాగరాజు, సంజీవ్ కుమార్, సంఘమిత్ర సోమశేఖర్, పలు శాఖల అధికారులు, మహిళా సంఘాలు, కూటమి నేతలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్షేత్ర అధ్యయన పరిశోధనలో ఐఏఎస్ బృందం



క్షేత్ర పరిశోధన అధ్యయనాన్ని సందర్శించిన ఐఏఎస్ బృందం

**కురబలకోట, నవంబర్ 11 ప్రభాతవార్త :**

కురబలకోట మండలంలోని కనసానివారిపల్లె గ్రామ సచివాలయాన్ని, క్షేత్ర అధ్యయన పరిశోధన కార్యక్రమాన్ని ట్రైనీ ఐఏఎస్ల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలోని గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రంచే అందజేస్తున్న వివిధ సేవలు గురించి అడిగి తెలుసుకొన్నారు. ప్రకృతి వ్యవసాయ కార్యకలాపాలు 365 రోజులు పంటసాగు విధానాన్ని గురించి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎన్టీఆర్ వృద్యాప్య ఫించన్లు, మహిళలకు ఉచిత గ్యాస్, ఆర్టీసిలో ఉచిత ప్రయాణం, తల్లికివందనం, మద్యాహ్న భోజనం, ఆరోగ్యవైద్యసేవలు, రైతుసేవా కేంద్రాల ద్వారా రైతులకు వ్యవసాయ రంగానికి అందిస్తున్న సేవలను, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, ఎంపిపి పాఠశాల పనితీరు, మొక్కల పెంపకం తదితర పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకొన్నారు. ట్రైనీ ఐఏఎస్లు పార్టీవ లమ, హరిప్రసాద్ పోతురాజు, అషీస్శర్మా, రిబోర్ బరద్వాజ్, పటేల్ కుషన్ బద్రాన్, ఆనంద్ ప్యారేలాల్లు మండల అధికారులను పలు ప్రశ్నలు వేసి సమాదానాలను రాబాట్టారు. వ్యవసాయ అధికారిణి వినుత ఆర్ఎస్కె సిబ్బంది భూదేవి, పవన్కుమార్, తరుణ్, స్వాతి, మురళి, బింద, సుధాకర్, ఏపిసిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కౌశల్ పోటీలకు చిట్వేలి విద్యార్థులు

**చిట్వేలి, నవంబర్ 11, ప్రభాతవార్త:**

భారతీయ విజ్ఞానమండలి,ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీ మరియు ఏపీ కాస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆన్లైన్ కౌశల్ సైన్స్ ప్రతిభాన్వేషణ 2025 పోటీలకు స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం దుర్గరాజు తెలిపారు. మంగళవారం తను మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో కౌశలాలను పెంపొందించడానికి ఇవి ఉపకరిస్తాయాన్నారు.ఇవి క్విజ్, పోస్టర్, రీల్స్ మూడు విభాగాలలో మూడు స్థాయిలలో జరుగుతాయన్నారు. క్విజ్ విభాగంలో తేజశ్రీ, హేమసాయి రెడ్డి, అహమ్మద్, రీల్ విభాగం లోభవ్య పోస్టర్ విభాగంలో సాత్వికలు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ చిరు జ్ఞాపికను అందజేశారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు సోఫియా కోఆర్డినేటర్గా వ్యవహరించారు.కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కళావతి, సుహాసిని, భాస్కర్ రెడ్డి, శివ నారాయణ,లత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

**వేంపల్లి:నవంబర్:11:(ప్రభాత వార్త)**

స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపికలలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జట్టుకు వివిధ రకాల ఆటలకు స్వామి వివేకానంద విద్యార్థులు పలువురు ఎంపికయ్యారు. విజయవాడ , శ్రీకాకుళం లో జరిగిన నేషనల్ గేమ్స్ ఎంపికలలో పాల్గొన్నారనీ కరెస్పాండంట్ రామాంజనేయు రెడ్డి తెలిపారు.. రాబోయే రోజుల్లో మదనపల్లి, కాకినాడ, విజయనగరం లలో జరగబోయే నేషనల్ లెవెల్ ఎంపికలలో పాల్గొనడానికి ఖోఖో విభాగం నుండి అండర్ 14 కే. భరణి కుమార్ రెడ్డి ,డీ.జీ . పవన్ కొండారెడ్డి ,అండర్ 17 విభాగంలో ఎం . దేవేంద్రారెడ్డి ,పి.మహేశ్వర్ రెడ్డిలు ఎంపికయ్యారన్నారు. బాస్కెట్బాల్ పోటీలలో అండర్ 14 ఎం. ప్రవీణ్ కుమార్ రెడ్డి కే. గౌతం కుమార్ రెడ్డిలు అండర్ 17 సి . కార్తీ కుమార్ రెడ్డి, అండర్ అండర్ 19 విభాగంలో సి. శ్రీమణి, కే. రేవంత్కుమార్రెడ్డిలు ఎంపికయ్యారన్నారు. ఇక హ్యాండ్ బాల్ పోటీలకు అండర్ 14 నుండి జి. షర్మిల,ఎం. ప్రశాంత్ కుమార్రెడ్డి, ఎం. దేవేంద్రరెడ్డి, అండర్ 17 విభాగానికి సి. హాసిని, వి.ప్రమీల, కే. సాహిత్యలు అండర్ 19 విభాగానికి, ఎస్. భాను శ్రీ ఎంపికయ్యారన్నారు. ఇక అథ్లెటిక్స్ విభాగానికి డి.శివమణి పి.గోవర్ధన్రెడ్డి ఎంపికయ్యారు. జిల్లాస్థాయి యోగా పోటీలకు ఆర్. సుమాంజలి, ఎం. ప్రవీణ్ కుమార్రెడ్డిలు కూడా ఎంపికయ్యారు. వివిధ రకాల ఆటలకు అన్ని విభాగాలకు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల కృషిచేసిన పి .ఈ. టి . పద్మజను పాఠశాల కరెస్పాండంట్ రామాంజనేయు రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.



## శాశ్వత పరిష్కారం చూపండి

**రాయచోటి నవంబర్ 11 ప్రభాతవార్త**

మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి రాయచోటిలోనే తనక్యాంప్ కార్యాలయంలో మంగళవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కువగా రైతుల నుంచి భూ సమస్యలు వివాదాలకు అర్జీలు తమ దృష్టికి వస్తున్నాయని వాటిని శాశ్వత పరిష్కారం చూపే విధంగా రెవెన్యూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నామన్నారు ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ని పలువురిని కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా పలువురు అధికారులు నాయకులు దుశాలవ, పుష్పగుచ్చమ్మలతో మంత్రి ని ఘనంగా సన్మానించారు.



## ప్రజల జీవనోపాధి, విధానాలపై ఆరా




**లక్కిరెడ్డిపల్లి, నవంబర్ 11; ప్రభాతవార్త**

మారుమూల ప్రాంతాల ప్రజల జీవనోపాధి విధి విధానాలపై ఆయా శాఖల అధికారులపై 6 మంది ట్రైని ఐఏఎస్ అధికారులు ఆరా తీశారు. మంగళవారం బి ఎర్రగుడి గ్రామంలో పర్యటించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తో కలిసి గ్రామ అభివృద్ధి పరిపాలన విధానం ప్రజల యొక్క జీవనోపాధి ఏ విధంగా ఉంటుంది గ్రామ అభివృద్ధి గురించి సర్పంచ్ తో మాట్లాడారు గ్రామంలో పర్యటించి గ్రామ పంచాయతీ డిసిడిఎస్ శాఖపై శుభ్రత పరిశుభ్రత పైన అవగాహన కల్పించి ఆ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మారుమూల ప్రాంతాలలో ప్రజల జీవన విధానాలు వారు అభివృద్ధి కార్యక్రమాలు ఎలా సాగించాలి అందులో తమ బిడ్డలను పూర్తిస్థాయిలో విద్యావంతులు చేయడం ఆ విధానంలో పిల్లలను ఎలా చదివించాలి ఎలా అభివృద్ధి బాటలో నడిపించాలన్న విషయాలపై కలెక్టర్లు ఆరా తీశారు. గ్రామంలో ప్రతి ఒక్కరితో మాట్లాడారు దీనితోపాటు భూ సమస్యలు రెవిన్యూ విధానం పంచాయతీ అభివృద్ధి అన్న విషయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ తరుణ్ యాదవ్, ఐపీఎస్ హర్షవర్ధన్, ఐఎఫ్ఎస్సి తన్మైజః, ఐఆర్ఎస్ సౌరబ్ కుమార్, ఐఆర్ఎస్ వినీత్ జాదవ్, ఐఆర్ఎస్ తనక డి ఆనంద్, ఐఆర్ఎమ్ ఎస్ ,ఎంపీడీవో రెడ్డయ్య ఈవోపిఆర్డి ఉషారాణి పంచాయతీ సెక్రెటరీ నాగమణి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లెలమ్మ జాతర



**మైదుకూరు, నవంబర్ 11, ప్రభాతవార్త:**

కడప జిల్లా మైదుకూరు పట్టణ వనిపెంట రోడ్డు లోని ఎర్ర చెరువు పక్కనే వెలిసిన శ్రీశ్రీశ్రీ మల్లె లమ్మ జాతర అమ్మవారి సన్నిధిలో మేదరి కులస్తులు ఘనంగా నిర్వహించారు. పట్టణ మున్సిపాలిటీలోని ప్రొద్దుటూరు రోడ్డు, మూల బాట, నంద్యాల రోడ్డు సీతా రామాంజనేయ పురం, బద్వేల్ రోడ్డు గాంధీ నగర్, వాసులు ప్రతి సంవత్సరం కార్తీక మాసం మూడవ మంగళవారం మేదరి కులస్తులు ఆధ్వర్యంలో బోనాలు పెట్టడం ఆనవాయితీ అని తెలిపారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా కడప జిల్లా ప్రెసిడెంట్ ఆర్ల.గంగయ్య పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి మైదుకూరు మేదరి కుల సంఘం ప్రతినిధులు, పెద్దలు, మహిళలు, భీమా,టంగుటూరి విజయ్ కుమార్,చిన్న సుబ్బయ్య,యల్లాలు, మధు, సుబ్బారావు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలపై ప్రజాదర్బార్



**చిన్నమండెం నవంబర్ 11 ప్రభాతవార్త:**

మంగళవారం రోజు ఉదయం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన, సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రికి అధికారులు నాయకులు దుశలవాలతో సన్మానించారు.

## లోకేష్ దృష్టికి నియోజకవర్గ సమస్యలు

**నందలూరు, నవంబర్11 ప్రభాతవార్త**



రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ని మంగళగిరిలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి మంగళవారం కలిసి రాజంపేట నియోజకవర్గంలోని పలు సమస్యలను వివరించారు. మంత్రి దృష్టికి నియోజకవర్గంలో రహదారులు, నీటి పారుదల, విద్యుత్ సదుపాయాలు, యువత ఉపాధి అవకాశాల అభివృద్ధికి సంబంధించి చర్యలు తీసుకోవాలని తీసుకెళ్లినట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధిత శాఖల ద్వారా తక్షణ చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు భద్రతా ఏర్పాట్లు

**రాయచోటి, నవంబర్ 11 ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు చిన్నమండెం పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశా రు. కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కో య ప్రవీణ్ పర్యవేక్షణలో, జిల్లా ఎ స్పీ ధీరజ్ కునుబిల్లి ఆధ్వర్యంలో మంగళవారం చిన్నమండెంలోని ఏఆర్ కల్యాణ మండపంలో విస్తృత సమీ క్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో బం దోబస్తు విధుల్లో ప్రతి ఒక్కరు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, రూట్ మ్యాప్, కాన్వాయ్ మార్గం, హె లి ప్యాడ్, లబ్ది దారుల పక్కాగృహాలు, ప్రజావేదిక, పార్టీ క్యాడర్ మీటింగ్ ప్రాంతాల వద్ద కచ్చితమైన భద్ర తా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసు అధికారులు, మఫ్టీ పోలీసులు, స్పెషల్ పార్టీ బృందాలు, బాంబ్ స్క్వాడ్, మరియు పోలీసు జాగిలాల బృందాలు ఒకరితో ఒకరు సమన్వయంతో విధులు ని ర్వర్తించాలి. ట్రాఫిక్, పార్కింగ్, ప్రజా రవాణా సదుపాయాలపై ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమన్వ యం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి మండిపల్లి






**రాయచోటి నవంబర్ 11 : ప్రభాతవార్త**

సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ లక్ష్యంగా స్థానిక వనరులతో సంపదను సృష్టించే ప్రణాళికలు, ముందుచూపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా 17 జిల్లాలలోని 50 ఎంఎస్ఎంఈ పార్కుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిఎం నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. జిల్లా నుండి ఈ కార్యక్రమానికి రాయచోటి మండలంలోని సిబ్యాల గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ మాట్లాడు తూ గత ప్రభుత్వం పెన్షన్లు, ఉచిత బియ్యం, అమ్మ ఒడి వంటి సంక్షేమ పథకాలపై మాత్రమే దృష్టి సారించి, అభివృద్ధిని పూర్తిగా నిరక్ష్యం చేసిందన్నారు. ప్రస్తుత మన ప్రభుత్వం కేవలం సంక్షేమమే కాకుండా, అభివృద్ధిని కూడా చేసి చూపిస్తోందన్నారు. ప్రజలకు నిత్య అవసరాల కల్పనే కాకుండా, ఉద్యోగ కల్పన ద్వారా వారికి సాధికారత కల్పించడంపై దృష్టి సారించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఒక మహోన్నతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే ఈరోజు ఆంధ్రప్రదేశ్లో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ ఏపీ ఐసీసీ తరపున ఇండస్ట్రియల్ పార్కులు శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే తరానికి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తామన్నారు. అందులో భాగంగానే ఉపాధి కల్పించాలంటే రాష్ట్రంలో పెట్టుబడులు రావాలన్నారు. పెట్టుబడులు వచ్చినప్పుడే ఇక్కడ ఫ్యాక్టరీలు ఐటీ కంపెనీలు వస్తాయన్నారు. చదువు పూర్తయిన వారందరికీ ఉద్యోగాలు కల్పన చేసినప్పుడే నిజంగా ఈ చదువుకు సార్థకత ఉంటుందనీ గట్టిగా మన ముఖ్యమంత్రి నమ్మారన్నారు. ఆ సార్థకత రావాలంటే కచ్చితంగా పెట్టుబడులు రావాలన్నారు మన ప్రాంతంలోనే. ఫ్యాక్టరీలు, ఐటీ కంపెనీలు ఇలాంటి పరిస్థితి వస్తేనే మన బిడ్డలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. కాబట్టి ఈ లక్ష్యం కోసం చంద్రబాబునాయుడు ఆలోచించి ప్రతి ఒక్క నియోజకవర్గంలో పెట్టుబడులు కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 100 ప్రదేశాల్లో పరిశ్రమల యూనిట్లు, ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. కొన్ని యూనిట్లు పూర్తయ్యి ప్రారంభం కాగా మరికొన్ని కొత్తగా ప్రారంభమయ్యాయన్నారు. 50 కొత్త ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇవి రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధిలో చారిత్రాత్మక మైలురాయిగా నిలవనున్నాయన్నారు. యువతకు సొంత ఊర్లోనే ఉద్యోగాలుఇకపై రాష్ట్ర యువత దూర ప్రాంతాలకు వెళ్లకుండానే తమ సొంత జిల్లాల్లో ఉపాధి పొందగలరని చెప్పారు. జిల్లా ప్రజలు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి సహకరిస్తే ఈ ప్రాంతం పరిశ్రమల హబ్గా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు, ఏపిఐఐసి అధికారులు, పారిశ్రామిక వేత్తలు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.

## నేషనల్ స్థాయి అథ్లెటిక్స్కు విద్యార్థులు



**బద్వేలు అర్బన్, నవంబర్ 11, ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల బద్వేల్ నందు 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ జాస్మిన్ శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగిన అండర్ 14 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ హైజంప్ పోటీలలో రెండవ స్థానం సాధించి నేషనల్ స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించింది. మరియు 100 మీటర్ల రిలే పోటీలలో మూడవ స్థానం సాధించగా (3) ఇదే పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దాదాపీర్ అనే విద్యార్థి డిస్కస్ త్రో లో నాలుగవ స్థానం సాధించడం జరిగింది. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకట సుబ్బారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్. సుబ్బారావు, కె. కొండయ్య, ఆర్. వెంకటరమణ, బాలయ్య యస్. నాగరాజా రెడ్డి మరియు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థులు వీరిని అభినందించారు.

## బ్రహ్మంగారి హుండీల 36 లక్షల ఆదాయం

**బ్రహ్మంగారిమఠం నవంబర్ 11 ప్రభాతవార్త**



జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఆదేశాల మేరకు బ్రహ్మంగారి హుండీల లెక్కింపును నిర్వహిస్తున్నామని డిప్యూటీ కమిషనర్ పట్టెం గురుప్రసాద్ పేర్కొన్నారు. 3 నెలలలో 6 హుండీల లెక్కింపు చేయగా ఆదాయం 36,38,302/రూపాయలు నగదు, బంగారం 70 గ్రాముల 220 మిల్లీ గ్రాములు, వెండి 450 గ్రాములు వచ్చినట్లు డిప్యూటీ కమిషనర్ పట్టెం గురు ప్రసాద్ తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో పూర్వపు మఠాధిపతి కుమారుడు వెంకటాద్రిస్వామి,రెండవ భార్య మారుతి మహాలక్షుమ్మ,అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, భక్తులు,చెన్నూరు శ్రీ వారిసేవా సమితి వారు,మఠం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలందించాలి



**వేంపల్లె నవంబర్ 11 (ప్రభాత వార్త)**

విజిబుల్ పోలీసింగ్ ద్వారా గ్రామాల్లోని ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి వీరి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. పాత నేరస్తులు, సస్పెక్ట్ కార్యకలాపాలపై నిఘా ఉంచాలని, మట్కా, బెట్టింగ్, జూదం తదితర నేరాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసులు త్వరితగతిన విచారణ జరిపి పరిష్కారించాలని, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే గస్తీని ముమ్మరంగా నిర్వహించాలని, అనుమానస్పదంగా తిరిగే వారిని విచారించాలన్నారు. ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించి, సమస్యని చట్టపరిధిలో న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ టి.నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం

**బ్రహ్మంగారిమఠం నవంబర్ 11 ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి మంగళ వారం,శుక్రవారం, ఆదివారం రోజున శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి గుడి చుట్టూ ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. మంగళవారం రోజు ఉభయ దాతలైన మైసూర్ వాస్తవులు వీరయ్య ధర్మపత్ని వెంకటమ్మ భక్తులు రథోత్సవంను నిర్వహించారు, ఈ అవకాశాన్ని భక్తులందరూ ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో పవన్ పూజారి, పూజారి మిథున్,సిబ్బంది గురుప్రసాద్, చిన్న సుబ్బారాయుడు,భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.

